తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
30 ఆగస్ట్ 2024
పేజీలు : 08



# న్యాల్‌కల్ ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం..!




## సమస్యల వలయంలో కేంద్రం సతమతం

**అది ఉమ్మడి మెదక్ జిల్లాలోనే సుఖ ప్రసవాలకు పెట్టింది పేరు.. జిల్లా ఉన్నతాధికారుల ఇచ్చిన టార్గెట్‌ను అధిగమించి ప్రసవాలు జరిగే కేంద్రమది.. జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా పలుమార్లు ప్రశంసలు అందుకున్న ఆసుపత్రి అది.. రోగులకు మెరుగైన సేవలందించిన ఆసుపత్రి నేడు సమస్యలతో సతమతం అవుతోంది. కొరవడిన జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ, నిరుపయోగంగా సాంకేతిక పరికరాలు, కాలం చెల్లిన సామాగ్రి, ఇతర పరికరాలు, దుర్వాసనతో కంపు కొడుతున్న శౌచాలయాలు, తదితర సమస్యలతో సతమతమై న్యాల్ కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం సోకిన చందంగా మారింది.**

**న్యాల్‌కల్, ఆగస్టు 29 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గత కొంత కాలంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వివిధ రకాల జబ్బులతో సతమతం అవుతున్న రోగులకు సరైన చికిత్సలు అందించక పోవడంతో ఏకంగా ఆసుపత్రికే అనారోగ్యం సోకిన చందంగా మారింది. జిల్లాలో 33 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు మెరుగైన చికిత్స, సామర్థ్యానికి మించి డెలివరీ చేసిన ఘన చరిత్ర ఈ ఆసుపత్రిది. అయితే ఆసుపత్రిలో సిబ్బంది కొరత, విధి నిర్వహణలో ఉన్న కొందరు సిబ్బంది సమయ పాలన పాటించకపోవడం, ఆసుపత్రిలో నిరుపయోగంగా వివిధ రకాల పరికరాల వంటి తదితర సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స రోగులకు అందని ద్రాక్షగా మారింది.




**నిరుపయోగంగా సాంకేతిక పరికరాలు..!**

24 గంటలు, 6 పడకల ఆసుపత్రిలో రోగులకు మెరుగైన చికిత్సలు అందించేందుకు ప్రభుత్వం రూ: లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన పలు సాంకేతిక పరికరాలు ఎందుకు పనికి రాకుండా నిరుపయోగంగా మారాయి. అప్పుడే జన్మించిన శిశువుల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన యంత్ర పరికరం నిరుపయోగంగా 2లో..




# సైబర్ నేరస్తుల ముఠా పట్టివేత

## ఫేక్ లోన్ యాప్‌ల పేరున మోసం

**రూ.20 లక్షల డబ్బులు కాజేసిన సైబర్ నేరగాళ్లు : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి,ఆగస్టు29(జనంసాక్షి) :** ముద్ర మరియు ధని లోన్ అనే ఫేక్ లోన్ యాప్ ల ద్వారా రూ.20 లక్షల డబ్బులు కాజేసిన సైబర్ నేరస్తులను పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ వెల్లడించారు.గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ కేసుకు సంబంధించిన వివరాలు తెలిపారు.ఈ సైబర్ నేరస్థుల ముఠా నుంచి 26 మొబైల్ ఫోన్ లు, 22 సిమ్ కార్డులు, 5 మోటార్ సైకిల్ లు, రూ. 85,000 నగదుతో కలిపి మొత్తం రూ. 10 లక్షల విలువ గల వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

**ఎస్పీ తెలిపిన వివరాలు ఇలా...**

కొత్తకోటకు చెందిన కొత్త కుమ్మరి రాజు అను వ్యక్తి ముద్ర విశ్వకర్మ లోన్ కు జనవరి నెలలో ఆన్ లైన్ లో అప్లికేషన్ పెట్టుకున్నాడు. తేదీ 11.07.2024 నాడు సైబర్ నేరగాళ్లు ఒక వాట్సాప్ నెంబర్ నుండి అతని నెంబర్ కు పీఎం విశ్వకర్మ లోన్ మంజూరీ కావడానికి డబ్బులు పంపించాలని మెసేజ్ పంపగా, అతను వారి గూగుల్ పే, ఫోన్ పే నెంబర్లకు రెండు విడతలలో మొత్తం రూ 12,250 పంపాడు.మరలా టాక్స్ కట్టాలని రూ .9,000 అడగగా తనకు అనుమానం వచ్చి, వెంటనే కొత్తకోట పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేశారు.

కొత్తకోట పోలీస్ స్టేషన్ సైబర్ నేరమునకు సంబందించిన కేసు పరిశోదనలో 2లో..

# పేటలో ఘనంగా క్రీడా దినోత్సవ సంబరాలు



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్థానిక మినీ స్టేడియం నందు హాకీ మాంత్రికుడు మేజర్ ద్యాన్చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా క్రీడా దినోత్సవాలు నిర్వహించారు. ఉదయం భారీ ర్యాలీ నిర్వహించారు.ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూజా కార్యక్రమం అసిస్టెంట్ కలెక్టర్ గరీమ నరుల నిర్వహించారు. క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు యువజన సంఘాలు పుర ప్రముఖులు పిడి, పి ఈ టి ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు విద్యార్థులు పాల్గొని స్థానిక స్టేడియం నుండి నారాయణపేట వీధుల వెంబడి ర్యాలీని నిర్వహించి క్రీడా ఆవశ్యకతను స్లోగన్ల రూపంలో తెలియచేశారు.క్రీడా దినోత్సవం సందర్భంగా వివిధ అంశాల పైన ఆట పోటీ లు నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. బహుమతి ప్రధానోత్సవం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ఆటల అవశ్యకత వాటి వల్ల ఉపయోగాలు భవిష్యత్తులో నారాయణపేట పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. డి వై ఎస్ ఓ వెంకటేష్ మాట్లాడుతూ ఒక్క క్రీడల వల్లనే విద్యార్థుల ఆరోగ్యం బాగుంటుందని క్రీడలు జీవితంలో ఒక భాగం కావాలని ప్రతి వ్యక్తి ఏదో ఒక క్రీడలు అలవర్చుకొని రోజు ప్రాక్టీస్ చేయాలని శారికంగాను మానసికంగానూ దృఢంగా తయారవుతారని అన్నారు. అలాగే నారాయణ పేట జిల్లా నుండి ఈ అకాడమీక్ సంవత్సరంలో జాతీయ స్థాయిలో 41 మంది విద్యార్థులు పాల్గొన్నారని వారిలో 8 బంగారు ఆరు రజితము 4 బ్రౌన్జ్ పథకాలను సాధించడం జరిగిందని తెలిపారు. మున్ముందు జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు యువకులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని ఈ జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు.

**సమాజంలో శాంతి స్థాపన లక్ష్యం** 2
బ్రహ్మకుమారీ సిస్టర్ సుమంగళ రక్షాబంధన్ ఆత్మీయ సమ్మేళనం



## సమాజంలో శాంతి స్థాపన లక్ష్యం



**సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 29(జనంసాక్షి) :** సమాజంలో సుఖం, శాంతి, ప్రేమ, ఆనందము అందరిలోనూ తీసుకురావడం లక్ష్యంతోనే బ్రహ్మకుమారి సంస్థ పనిచేస్తుందని సిస్టర్ బి కే సుమంగళ అన్నారు. సంగారెడ్డి లోని మల్కాపూర్ బ్రహ్మకుమారీ సంస్థలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు రక్షాబంధన్ మరియు ఆత్మీక సమ్మేళనాన్ని నిర్వహించారు. అందరూ కొంత సమయాన్ని ఆధ్యాత్మిక జ్ఞానం కోసం భగవంతుని సన్నిధిలో గడపాలని స్ట్రెస్ నుంచి కొంత దూరం అవ్వాలని ఆమె తెలిపారు. ఫోర్త్ పిల్లారైన మీడియా చాలా బలవంతమైనదని సమాజాన్ని మార్చడానికి మీరంతా కృషి చేయాలని బికే సునందన సిస్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులకు ఆత్మీయ రక్షాబంధన్ రాఖీలను కట్టి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాజ వర్ధన్, జగదీశ్వర్, రాధిక పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కుపంపిణి చేసిన నాగేష్ షెట్కార్



**నాగలిగిద్ద, ఆగస్టు 29 (జనం సాక్షి) :** నాగల్గిద్దా మండలం ఇరాక్ పల్లి గ్రామానికి చెందిన మారుతీ కి 18వేల సీఎం ఆర్ ఎఫ్ చెక్కు ను గురువారం జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ స్వగృహంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందించడానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అంతు పటేల్,మాజీ ఎంపీపీ రామారావు,దత్తు రావు ,గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల్లో రెడ్డి భవనం ఓపెనింగ్



**ఉప్పునుంతల (జనంసాక్షి) :** ఉప్పునుంతల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బడిన రెడ్డి భవన్ ఓపినింగ్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కూచిపూడి దామోదర్ రెడ్డి పాల్గొని భవనాన్ని ప్రారంభించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్ పాల్గొని.. ఎంతోమంది రెడ్డిలు కలిసి భవనం నిర్మించడం సంతోషించదగ్గ విషయమని వరకు కోనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అనంతరెడ్డి మాజీ జెడ్పిటిసి ప్రతాప్ రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# న్యాల్‌కల్ ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం

మారింది. ఈదురు గాలులతో వర్షం వచ్చిందంటే ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిచి పోనుంది. విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాంకేతిక పరికరం (బ్యాటరీ) నిరుపయోగా మారింది. కంపు కొడుతున్న మరుగు దొడ్లు, నీటి సమస్య మరి తీవ్రంగా ఉండడంతో రోగులు సమీపంలోని బహిర్భూమి, పంట పొలాల్లోకి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. స్థానికంగా 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో రాయికోడ్, ఝరాసంగం ఆసుపత్రుల నుండి హుటా హుటిన ఆసుపత్రికి తీసుకువచ్చి రోగులను మెరుగైన చికిత్సల కోసం సమీపంలోని ఏరియా ఆసుపత్రులకు తరలిస్తుంటారు.

**వైద్య సిబ్బంది కొరతతో..**

ఆసుపత్రిలో ఇద్దరు వైద్యాధికారులను నియమించాల్సి ఉండగా ఒకరికి మాత్రమే నియమించారు. ఉన్న ఆ ఒక్క వైద్యాధికారి జిల్లా ఉన్నతాధికారుల సభలు, సమావేశాలు, వివిధ కారణాలతో ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సేవలు అందించడం అందని ద్రాక్షగా మారింది. పూర్తిస్థాయిలో స్టాఫ్ నర్స్ లు, సిబ్బంది కొరత ఆస్పత్రి నిర్వహణకు ఇబ్బందిగా మారింది. ఆసుపత్రి నిర్వహణ కోసం మంజూరు అవ్వాల్సిన నిధులు సైతం విడుదల కాకపోవడంతో చిన్నపాటి సమస్యల సైతం పరిష్కరించలేని పరిస్థితి నెలకొంది. ప్రతి ఏటా రూ:1.75 లక్షల మేర 2023/24, 24/25 నిర్వహణ నిధులు నేటికీ మంజూరుకు నోచుకోలేదు. జిల్లాలోని ఎంతో మెరుగైన సేవలు అందించిన ఆసుపత్రి నేడు అనారోగ్యానికి గురైంది. వెంటనే స్పందించి రోగులకు మెరుగైన సేవలు, నిరుపయోగంగా ఉన్న పరికరాలను వినియోగం లోకి, సమస్యలతో సతమాతమవుతున్న ఆసుపత్రిని తిరిగి మెరుగైన సేవలు అందించే బాధ్యత జిల్లా ఉన్నతాధికారులపై ఎంతైనా ఉంది.





**నిర్వహణకు నిధుల కొరత : వైద్యాధికారి జైన్ అమృత్ రాజ్**

ఆసుపత్రి నిర్వహణకు గత కొంతకాలంగా ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. ఏటా రూ:1.75 లక్షల నిర్వహణ నిధులు. రెండు పర్యాయాలుగా నిలిచిపోయాయి. నెల రోజుల క్రితం కేవలం రూ:25 వేలు మాత్రమే మంజూరయ్యాయి. సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. సాంకేతిక పరికరాలు నిరుపయోగంగా మారాయి. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వినియోగంలోకి తీసుకువస్తాం. రోగులకు మెరుగైన సేవలందిస్తాం.

**న్యాల్ కల్ ఆసుపత్రిని మరింత మెరుగు పరుస్తాం..!**

**జిల్లా వైద్యాధికారిణి, డాక్టర్ గాయత్రి దేవి..!**

న్యాల్‌కల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాలింతలు, గర్భిణీలు, రోగులకు మెరుగైన సేవలు అందించిన ఆసుపత్రి అది. మరింతగా మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటాం. నిధుల కొరత కారణంగా సమస్యలు నెల కొన్నాయి. సాంకేతిక పరికరాలను వినియోగంలోకి తీసుకొస్తాం. సమస్యలను అధిగమించేందుకు అవసరమగు నిధుల మంజూరు కోసం వెంటనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం. స్థానిక వైద్యాధికారులతో చర్చించి రోగులకు మెరుగైన సేవలు అందిస్తాం. సిబ్బంది కొరత నెలకొంది. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.

# ప్రభుత్వం పేద ప్రజల ఇళ్లను కూలుస్తుందా

**దొంగ పట్టాలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోండి**

**ప్రభుత్వం పేదలను ఇబ్బందులకు గురి చేయొద్దు**

**ఇల్లు కూల్చి వేతలకు గురైన బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలి**

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** అక్రమ నిర్మాణాలు అంటూ ప్రభుత్వం నుండి పట్టాలు పొంది ఇల్లు నిర్మించుకున్న వారి ఇళ్లను సైతం అధికారులు కూల్చివేయడం దురదృష్టకరమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు . రెవెన్యూ మున్సిపల్ పోలీస్ అధికారులు కూల్చివేసిన పేదల ఇళ్లను గురువారం ఆయన పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా , నోటీసులు ఇవ్వకుండా పేద ప్రజల



ఇళ్లను ఎలా కులుస్తారని ఆన్నారు . దొంగ పట్టాలు ఉన్నాయంటూ కూల్చివేసిన అధికారులు పట్టాలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు . వికలాంగులు , అంధుల ఇండ్లను కూడా వదలకుండా కూలగొట్టారని , ఇండ్లు కూలగొడితే పేదలు ఎక్కడ ఉంటారో అన్న ఆలోచన లేకుండా కూల్చివేయడం ఎంతవరకు సమంజసమన్నారు . ఇండ్లు కూలగొట్టిన పేదలకు ఉండేందుకు వసతులు కల్పించాలి , వారికీ భోజన సదుపాయం కల్పించాలని , పేదలకు ప్రభుత్వం న్యాయం చేయాలి , కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి ఆయన డిమాండ్ చేశారు . దొంగ పట్టాలు ఉంటె వీళ్లకు ఇచ్చిన వాళ్ళమీద కేసులు పెట్టాలి కానీ దయచేసి పేదలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోతే మేము అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారికి కూలగొట్టిన చోట ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు . ఇండ్లలో నివాసం ఉంటున్నపట్టికి రాత్రి సమయంలో బయటికి పిలిచి ఇండ్లు కూలగొట్టారని బాధితులు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. కూల్చివేతల సమయంలో కొందరికి గాయాలయ్యాయని , ప్రభుత్వం పేదలపై ఇలాంటి దౌర్జన్యాలు చేయడం సరికాదని శ్రీనివాస్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు . ఇల్లు కూల్చి వేసిన బాయితులందరికీ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .

# సైబర్ నేరస్తుల ముఠా పట్టివేత

భాగంగా మొదటగా పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన కురుమూర్తి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోగా తను చేసిన నేరాన్ని ఒప్పుకొని, ఇట్టి నేరానికి సూత్రదారి అయిన నర్సింగ్ నాయక్ అనే వ్యక్తి వనపర్తి లో ఉంటాడని చెప్పగా అతనిని కూడా అదుపులోకి తీసుకోగా తను చేసిన నేరం ఒప్పుకున్నాడు. అతను వనపర్తి లో ఒక రూమ్ కిరాయి తీసుకొని రాతలవత్ రమేశ్, ఇస్లావాత్ రాములు అలియాస్ బాబు, కొత్తపల్లి ఉమేశ్, బోయ వీరేష్తో పాటు ,ఇద్దరు మైనర్లు ను ఉంచి ముద్రా లోన్ , ధని లోన్ ఫేక్ యాప్ ల ద్వారా సేకరించిన కస్టమర్ల వివరాలు (పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, ఈమెయిల్ అడ్రసులు, అప్లికేషన్ చేసుకున్నా తేదీ, ఎంత లోన్ కావాలి అనే తదితర వివరాలు) కలిగిన ఎక్సెల్ ఫైలును నర్సింగ్ నాయక్ బీహార్ కి చెందిన రోహిత్ అనే వ్యక్తి నుండి సేకరించి, తన దగ్గర ఉన్న ఫోన్ లను తీసుకొని, వనపర్తి చుట్టుపక్కల నిర్మానుష్యంగా ఉన్న స్థలాలకి తన టీం తో వెళ్ళి, అట్టి డాటా లో ఉన్న కస్టమర్లకు ఫోన్ చేసి వారికి లోన్ మంజూరీ చేస్తానని నమ్మించారు. వారి దగ్గర నుండి ఇన్సూరెన్స్, టీడీఎస్ ,జీఎస్టీ, ఫైల్ క్లోజింగ్ చార్జెస్, ప్రాసెసింగ్ ఫీజు, డాక్యుమెంటు చార్జెస్, సర్వీస్ చార్జెస్ అంటూ ఒక్కొక్కరి నుంచి రూ.10 వేల నుంచి రూ.40 వేల దాకా తీసుకున్నారు.వారికి లోన్ మంజూరైందని ఒక ఫేక్ డాక్యుమెంటును పంపే వాడు. సాయంత్రం వరకు కస్టమర్లకు ఫోన్ చేసి, తరువాత ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసి ఇంటికి వచ్చేవారు. బాధితుల నుండి కొట్టేసిన డబ్బులో రోహిత్ నుండి 50% తీసుకొని, నర్సింగ్ తన వంతుగా 25% ఉంచుకొని , మిగతా 25% డబ్బులు తన టీం సభ్యులందరికి కమిషన్ రూపంలో డబ్బులు ఇచ్చేవాడు.

**రాష్ట్ర స్థాయిలో దర్యాప్తు..**

ముద్ర , ధని లోన్ ఫేక్ యాప్ ల ద్వారా మోసపోయిన సైబర్ ఫిర్యాదులు రాష్ట్ర స్థాయిలో పెద్ద మొత్తం లో నమోదు కాగా, ఇట్టి ఫిర్యాదుల విచారణలో భాగంగా కొత్తకోట పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటి బ్యూరో ఇంచార్జి శ్రీమతి. షికా గోయల్ అడిషనల్ డీజీపీ, ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ డీఎస్పీ గిరిధర్ అధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటి ఇంచార్జి డీఎస్పీ, ఎన్ బీ . రత్నం , కొత్తకోట సీఐ రాంబాబు, కొత్తకోట ఎస్ఐ మంజునాథ్ రెడ్డి , జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేసి సైబర్ నేరస్తులను గుర్తించారు. వారిలో 8 మందిని ఆరెస్ట్ చేశామని , సైబర్ నేరగాళ్లలో ఇద్దరు బాలురు కూడా ఉన్నారు. వీరందరూ రెండు తెలుగు రాష్ట్రాలలో సుమారు మందికి ఫోన్ చేసి మోసాగించాలని చూశారు. కానీ ఇప్పటి వరకు దాదాపు 250 మందిని మోసగించి రూ. 20 లక్షలు కాజేశారు.

# నేడు శివ్వంపేటకు ఎమ్మెల్యే రాక

**శివ్వంపేట, ఆగస్ట్ 29 (జనంసాక్షి) :** ఈనెల 30న మండల కేంద్రమైన శివ్వంపేట కు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి రానున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వై. రాజా రమణా గౌడ్ గురువారం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆమె పర్యటనకు సంబం ధించిన వివరా లను వెల్లడిం చారు. శుక్రవారం ఉద యం 11 గంటలకు శివ్వంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరవు



తారని ఆయన చెప్పారు. కాబట్టి పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, దయచేసి మీమీ గ్రామాలలోని ల బ్ధిదారులను తీ సుకొనిరావా లని రమణా గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మెన్ చంద్రాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్ గుప్తాలు పాల్గొంటారని దీనిని శ్రే ణులు అందరూ గ్రహించాలని ఆయన సూచించారు.

# టిపిటిఎఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

- అధ్యక్ష కార్యదర్శులుగా ప్రవీణ్ కుమార్, సంతోష్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు29(జనంసాక్షి):** టిపిటిఎఫ్ (తెలంగాణ ప్రొగెసివ్ టీచర్ ఫెడరేషన్) కొండాపూర్ మండలం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీటీఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్ హాజరైనారు. టిపిటిఎఫ్ కొండాపూర్ మండల అధ్యక్షుడిగా ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో పర్యటించి ఉపాధ్యాయులచే సభ్యత్వం నమోదు చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుఅశోక్ మాట్లాడుతూకొండాపూర్ మండలం టిపిటిఎఫ్ సంగం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. పెండింగ్ డిఏ లను వెంటనే విడుదల చేయాలని,పి ఆర్ సి అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయుల పోస్ట్ లు మంజూరు చేయాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమా ండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జిటిలకు ఓటు హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా బాధ్యులు అనుముల రామచందర్, రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మయ్య యాదవ్,సోమశేఖర్, ఎన్నికల అధికారి,ఏ. అశోక్ కుమార్ పుండరికం, సాంబ శివుడు, నర్సింలు, అధిరాజ్, రవి, రవీం దర్ప్రదీప్ కుమార్,చంద్రయ్య, వెంకటశం, గోవర్దన్, మరియు, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.





# పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు.

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు29 (జనంసాక్షి):** పెండింగ్ కేసుల త్వరిత పరి ష్కారం, పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసుల వేగవం తమైన విచారణ, నాణ్యమైన, పారదర్శక మైన దర్యాప్తు, సాంకేతికత వినియోగం, నిందితులకు కఠిన శిక్షలు వంటి అంశాలపై నెలవారి సమీక్ష సమావేశంలో గురువారము జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివా సరావు పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాత్రిపూట గస్తీ పటిష్టం, ప్రాపర్టీ నేరాల నియంత్రణ, పాత కేసుల్లోని నింది తులపై నిఘా, మహిళల మిస్సింగ్ కేసుల త్వరిత పరిష్కారం, డయల్ 100 కాల్స్ కు తక్షణ స్పందన వంటి అంశాలను ఆయన నొక్కి



చెప్పారు.సీసీ కెమెరాల ఏర్పాటు, సైబర్ నేర బాధితులకు సాయం, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు, చట్టవిరుద్ధ కార్యకలాపాల అణచివేత, ఓవర్ లోడ్ వాహనాలపై చర్యలు, పండుగల సందర్భంగా శాంతి కమిటీ సమావేశాలు వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి

- రంగంపేట ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి

**కొల్చారం, (జనంసాక్షి):** భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ను యువత ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేటలో ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని గురువారం కొల్చారం మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు సహకారంతో 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు చండీప్రియ, ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, ముఖ్య అతిథులు, కోనాపూర్ మాజి సర్పంచ్ రమేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు, వార్డు సభ్యులు ఆరే రవీందర్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేటి ఈ కంప్యూటర్ యుగంలో శరీరానికి సరియైన వ్యాయామం లేకుండా పోయిందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ జయంతిని ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా గుర్తించడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం నరేషచారీ, శ్రీనివాస్, వసంత, శోభారాణి, సాత్విక, నాగరాణి, విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు




# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసినఎమ్మెల్యే

**మల్దకల్, ఆగస్టు29(జనంసాక్షి):** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మల్దకల్ మండలం కళ్యాణి లక్ష్మి, షాదీమూరక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీ చేశారు.మల్దకల్ మండలం పరిధిలోని వివిధ గ్రామంలోని సంబంధించిన 243 మందికి కళ్యాణ లక్ష్మి,షాదీమూరక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల తర్వాత కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది.ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.మహిళలు కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో



మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు,మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి , సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి,సత్యరెడ్డి, సీతారాం రెడ్డి, మధుసూదన్ రెడ్డి,విక్రమసింహారెడ్డి, నాయకులు అజయ్, తూం కృష్ణ రెడ్డి,గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటన్న, వెంకటేశ్వర్ రెడ్డి, సవారన్న, యాకోబు, జయరాం , ప్రతాప్,నరేందర్ ,మధు,ప్రవీణ్, నర్సింహులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలి

- ఎస్సై కురుమయ్య.

**మక్తల్, ఆగస్టు 29 (జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం గణపతి ఉత్సవాలపై శాంతియుత కమిటీ సమావేశాన్ని ఎస్సై కురుమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ డీజేలకు అనుమతి అన్నారు. కావున ఎవ్వరు కూడా డీజేలను వినియోగించరాదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క గణేష్ మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రిపూట కచ్చితంగా గణేష్ మండపం వద్ద ఇద్దరు కమిటీ సభ్యులు ఉండే విధంగా చూసుకోవాలని తెలియజేశారు. శోభాయాత్ర సమయంలో ఎక్కువగా శబ్దం వచ్చే డీజే లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్నటువంటి గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద డీజే సౌండ్స్ గాని ఇతర అల్లర్లు జరగకుండా గణపతి ఉత్సవ కమిటీ సభ్యులే చూసుకోవాలని అన్నారు. అలాగే మండపాల వద్ద విద్యుత్ సమస్య ఏర్పడితే స్థానికంగా ఉండే లైన్మెన్లను సంప్రదించి విద్యుత్ సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. మండపాల వద్ద పేకాట స్థావరాల నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గణపతి ఉత్సవాలు



పూర్తయ్యేంత వరకు అందరూ నియమనిష్టలతో పూజలు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే గ్రామాలలో నవరాత్రుల ముగింపు సందర్భంగా ఊరేగింపులు జరిగేటప్పుడు గ్రామాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గణపతి నిమర్జనం సమయంలో యువకులు చిన్న పిల్లలు చేరువుకుంటలలో లోతట్టు ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని కోరారు. కమిటీ సభ్యులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తూ, నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలో పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఎటువంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 కు సంప్రదించవచ్చునని, ఫోన్ చేసిన ఐదు నిమిషాల లోపు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుంటారని ఎస్సై కురుమయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆంజనేయులు, శంకర్, రాజు రెడ్డి, మండలంలోని గణపతి ఉత్సవాల కమిటీ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు అక్షరమాలగా వేసిన విద్యార్థులు

**నారాయణపేటజిల్లా,బ్యూరో(జనంసాక్షి):** తెలుగు వ్యవహారిక బాషా పితమహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా గురువారం మద్దూర్ మండలం రెనివట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు అక్షరాలు అయిన 'అ, ఆ' అక్షరాలలో విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వీరయ్య మాట్లాడుతూ తెలుగు భాషకి వేల సంవత్సరాల చరిత్ర ఉంది అని తెలుగు భాషకు గిడుగు రామమూర్తి చేసిన సేవలకు గుర్తించి ప్రభుత్వం ఆయన జయంతి ని



తెలుగుభాష దినోత్సవం జరుపుకుంటున్నాం అని ప్రపంచ భాషల్లో తెలుగు భాష తియ్యనైనది మరియు సులభంగా నేర్చుకునే బాషా అని మనం మన బాషా ను మరవరాదు ఆయన అన్నారు. ఈ సందర్భంలో బాల రాజు సతీష్ బ్రహ్మయ్య సాయికుమార్ రాజేష్ రాజశేఖర్ నరసింహులుపాల్గొన్నారు.

# జె.పీ.ఎన్.సి.ఈ లో జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు

**మహబూబ్‌నగర్‌రూరల్,ఆగస్టు29 (జనంసాక్షి):** మహబూబ్ నగర్ జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ క్రీడాది నోత్సవ కార్యక్రమం గురువారం జరుపుకొన్నారు. ఈ సందర్భముగా ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాంచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.ఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ ధ్యాంచంద్ క్రీడలకు చేసిన సేవ మరువలేనిదని భారత దేశానికి 1928,1932 మరియు 1936 సంవత్సరాలలో హాకీలో బంగారు పతకాలు సాధించడంలో ఆయన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమములో వివిధ విభాగాధిపతులు ఫిజికల్ డైరెక్టర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్వోన్నారు.



# నిధులు లేక నిరసిస్తున్న పంచాయతీలు

◆ నిలిచిపోయిన ప్రగతి పేరుకుపోయిన సమస్యలు

◆ ఎన్నికలు జరగక రాని ఆర్థిక సంఘం నిధులు





**మాగనూర్, (జనంసాక్షి):** మాగనూర్ మండలంలో పంచాయితీల పాలన అస్తవ్యస్తంగా తయారైంది.మండలంలో మొత్తం 16 పంచాయితీలు ఉన్నాయి.ఈ పంచాయితీలకు గత 10 నెలల నుంచి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది.ప్రత్యేక అధికారుల పని తీరుతో పాటు నిధులు లేక రాక ప్రగతి పడకేసింది.సమస్యలు తిష్టవేసి ప్రజలు సతమతమౌతున్నారు.అలాగే ఏమి చేయలేక గ్రామ కార్యదర్శులు ప్రజలతో మాటలు పడాల్సి వస్తున్నది. ఏ గ్రామం చూసినా ఏముంది గర్వకారణం అన్నట్లు ప్రతి గ్రామంలో పారిశుధ్యం,తాగునీటి సమస్య,విధి దీపాల సమస్య దోమల బెడదతో ప్రజలు నానా తిప్పలు పడుతున్నారు.పంచాయితీల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసే ఎస్ ఎఫ్ సి నిధులు గత రెండేళ్లుగా మంజూరు కాలేదు.అలాగే కేంద్రం మంజూరు చేసే ఆర్థిక సంఘం నిధులు సైతం పంచాయితీలకు ఎన్నికలు జరగక పోవడంతో ఆనిధులు సైతం మంజూరు కావడం లేదు.దాంతో గ్రామాల్లో డ్రైనేజీలు కట్టాలన్నా వీధిలైట్లు వేయాలన్న డబ్బులు లేక గ్రామ కార్యదర్శులు సతమతం అవుతున్నారు.సమస్య వచ్చినా బారమంతాకార్యదర్శుల పైనే పడుతున్నది.ఏమి చేయలేక పోతుండటంతో ప్రజలతో మాటపడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కానీ ప్రత్యేక అధికారులు ఏమి పట్టనట్లు అంటి ముట్టని విధంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.కనీసం దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయడానికి నిధులు లేక ఫాగింగ్ చేయక దోమల బెడద తో గ్రామంలో ప్రజలు వివిధ రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలు అవుతున్నారని వాపోతున్నారు.అలాగే పంచాయితీ కార్మికులకు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.ఇకనైనా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

# డిప్యూటీ ఈఓఎంఈఓ ప్రమోషన్లు ఇవ్వాలి

◆ అమరేందర్ రెడ్డి విష్ణువర్ధన్




**పెబ్బేరు,ఆగస్టు29(జనంసాక్షి):**తపస్ పెబ్బేరు శ్రీరంగాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం పెబ్బేరు శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలంలోని వివిధ ఉన్నత ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ జిల్లా సాంస్కృతిక కన్వీనర్ సుదర్శన్ జిల్లా మీడియా కన్వీనర్ శశివర్ధన్ జిల్లా టెక్నికల్ కన్వీనర్ మల్లేష్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ సతీష్ కుమార్ మండల కార్యదర్శి సురేందర్ సురేష్ తదితర తపస్ ఉపాధ్యాయ బృందం. పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను క్లియర్ చేసి డిప్యూటీ ఈవో ఎంఈఓ జూనియర్ లెక్చరర్ డైట్ లెక్చరర్ ప్రమోషన్లు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 5 డిఏ లతోపాటు పిఆర్సి నీ వెంటనే అమలు చేయాలని కేజీబీవీ %హూహూ% ఉద్యోగులకు ఉద్యోగ భద్రతను కల్పిస్తూ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని %ఎవ% చేసిన ఎస్ జి టి ఉపాధ్యాయులకు కూడా ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా అవకాశం కల్పించాలని మోడల్ స్కూల్ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# పాడి పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు



**మల్దకల్, ఆగస్టు29(జనంసాక్షి):** మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో గురువారం పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ కోసం పరీక్షలు నిర్వహి ంచినట్లు పాల్వాయి పశువైద్యాధికారి డాక్టర్ టి ఉషా తెలిపారు.మల్దకల్ మండల పరిధిలోగల అమరవాయి గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం నిర్వహించి ఎదకురాని 10, పశువులకు చికిత్స 24 పశువులకు చూడి పరీక్షలు చేయడం జరిగింది.15 దూడలకు నట్టల నివారణ మందులు త్రాపించడం జరిగింది.152 పశువులకు ఉచితంగా ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు వేయడం వేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని పెయ్య దూడల ఉత్పత్తి పథకం గురించి రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ధరూర్ పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటరాజు,పశు వైద్య సిబ్బంది రాముడు, గోపాలమిత్ర ఆంజనేయులు రైతులు పాల్గొన్నారు.

# ధ్యాన్ చంద్ ను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలి



**వనపర్తి,ఆగష్టు29(జనంసాక్షి):**హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ ను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు. జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలోని హాకీ స్టేడియంలో గురువారం ఉద్యోగుల స్నేహపూర్వక క్రీడలను ఏర్పాటు చేయగా క్రికెట్ బ్యాట్ తో ఆడి కలెక్టర్ క్రీడలు ప్రారంభించారు.ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముందుగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ ను క్రీడాకారులు స్ఫూర్తి గా తీసుకోవాలని, పట్టుదల, మొక్కవోని ఆత్మవిశ్వాసం అలవర్చుకోవాలని తెలుపుతూ పోటీలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. వరుసగా మూడు సార్లు ఒలంపిక్ లో భారత దేశానికి బంగారు పతకం గెలవడంతో ప్రధాన భూమిక పోషించిన హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ అని గుర్తు చేశారు.ఆయన జన్మదినం అయిన ఆగష్టు 29న కేంద్ర ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటుందన్నారు. అందులో భాగంగా వనపర్తి జిల్లాలో యువజన క్రీడా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల క్రీడా పోటీలను నిర్వహిస్తుందని, వాలీబాల్, క్రికెట్, చేస్, తాడు లాగుడు పోటీలు నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి సుధీర్ రెడ్డి, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, వ్యాయామ ఉపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసికోల్లాసం



**మక్తల్,ఆగస్టు29(జనంసాక్షి):** మేజర్ ధ్యాన్చంద్ జయంతిని, 13వ జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరైన క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా విద్యార్థులు, క్రీడాకారులు జాతీయ జెండాలను చేతబుని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్టేడియం గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో 15 మంది జాతీయస్థాయి క్రీడాకారులను శాలువా, మెడల్స్ అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా తన సొంత ఖర్చులతో క్రీడారంగానికి సేవలు అందిస్తున్నందుకు గోపాలంను అభినందించారు. బి.గోపాలము మాట్లాడుతూ1912 ఆగస్టు 29న ఈ జాతీయ క్రీడల దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. భారతదేశానికి హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ 1928, 1932, 1936 వరుసగా మూడుసార్లు భారతదేశానికి ఒలంపిక్స్ లో హాకీ క్రీడల్లో బంగారు పతకాలను అందించిన గొప్ప వీరుడని అన్నారు. అంతర్జాతీయ స్థాయి హాకీ క్రీడల్లో 570 గోల్స్ చేసిన గొప్ప హాకీ వీరుడని ధ్యాన్చంద్ అని కొనియాడారు. ధ్యాన్చంద్ హాకీ క్రీడారంగానికి సేవలందించినందుకు పద్మ విభూషణ్, ఖేల్ రత్న, ద్రోణాచార్య, ధ్యాన్చంద్ అవార్డులను కేంద్ర ప్రభుత్వము అందించి గౌరవించిందని తెలిపారు. విద్యార్థులందరూ క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్రేష్, దామోదర్, మంజుల, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలి

◆ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్,బ్యూరో,(జనంసాక్షి):**గ్రామ పంచాయతీ వార్డువారిగా తయారు చేసే ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలని , ఓటరు జాబితాకు సంబంధించిన మ్యాపింగ్ ను నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీ అధికారులు, ఎన్నికల సంబంధిత అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటరు జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో ఓటరు జాబితా మ్యాపింగ్ 76 శాతం పూర్తయిందని, తక్కిన 24 శాతాన్ని ఈ నెల 31 లోపు పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ఇందుకుగాను జిల్లా స్థాయిలో ఎలక్షన్ సెల్ ను ఏర్పాటు చేయాలని, మ్యాపింగ్ పై ప్రతిరోజు ప్రోగ్రెస్ ను తనకు పంపించాలని ఆదేశించారు. ఓటరు జాబితా తయారీ , ప్రచురణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని , వార్డు వారి గా తయారు చేసే ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని, ముఖ్యంగా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు ముందే అన్ని సరిచూసుకొని పారదర్శకంగా ఉండేలా ఓటరు జాబితాను రూపొందించాల్సిన అవసరం ఉందని ఆమె చెప్పారు . అంతకు ముందు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని, ఓటరు జాబితా మ్యాపింగ్ ను త్వరితగతిన పూర్తి చేయాలని , వచ్చే నెల 5 నాటికి పూర్తి సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఓటరు జాబితా తయారీ ప్రచురణలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వొద్దన్నారు. పోలింగ్ కేంద్రాల వివరాలను వచ్చే నెల 10 న నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని , అప్పటివరకు ఎంపీడీవోలు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఏమైనా మార్పు, చేర్పులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, స్పెషల్ కలెక్టర్ ముకుంద రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి పార్థసారథి, జడ్పి సీఈవో వెంకటరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు .

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి,ఆగష్టు29(జనంసాక్షి):** పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి వద్ద జరిగినరోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోయ చందు,బోయ అశోక్ ల మృత దేహాలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ వద్ద సందర్శించారు. వారి పార్థివ శరీరాలకు శ్రద్ధాంజలి ఘటించారు. పోస్టుమార్టం నిర్వహించి కళేబరాలను బంధువులకు అప్పగించాలని డాక్టర్లకు సూచించారు. మృతుల కావలి వెంకటయ్య,శ్రీపురం వెంకటస్వామి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇటీవల మరణించిన పాతకోట జయరెడ్డి కుమారుడు జయచంద్ర రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన సతీమణి మంజులను ఓదార్చి ధైర్యంగా ఉండాలి అని అన్నారు. అనంతరం పట్టణములో 23 వ వార్డుకు చెందిన పౌల్ట్రీ ఫార్మ్ అధినేత కె.మురళీధర్ రెడ్డి సతీమణి కె.లలితమ్మ అనారోగ్యంతో బాధప డుతున్న విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించి కుమారుడు పవన్ కుమార్ రెడ్డి కి ధైర్యం చెప్పారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్



జిల్లా అద్యక్షులు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అద్యక్షుడు రమేష్ గౌడ్,మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్,నాయకులు స్టార్ రహీమ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఎం.డి .గౌస్, వహీద్ చిట్యాల రాము, నందిమల్ల సుబ్బు, రామస్వామి,తోట శ్రీను, పామురెడ్డి పల్లి నాయకులు మన్నెపు రెడ్డి,నాగేంద్ర రావు,వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవ ర్యాలీ

మక్తల్ ఆగస్టు 29 (జనంసాక్షి) మేజర్ ద్యాన్ చంద్ పుట్టినరోజు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మక్తల్ పట్టణంలోని ప్రభుత్వం మరియు ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు 2000 వేల మంది విద్యార్థులతో క్రీడా ర్యాలీ నిర్వహించారు. స్థానిక మినీ స్టేడియం లో క్రీడా జ్యోతిని బాలికల ఉన్నత ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరయ్య వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాయమ ఉపాధ్యాయులు మాట్లాడుతూ మన దేశానికి ఒలంపిక్ క్రిడల్లో 8 గోల్డ్ మెడల్స్ రావడానికి ముఖ్య కారకులు మేజర్ ధ్యాన్ చంద్. అలాంటి గొప్ప క్రీడాకారుని జన్మదినాన్ని మనం ఈరోజు క్రీడాదినోత్సవంగా జరుపుకుంటున్నాం. కావున ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత క్రీడారంగం వైపు ఆసక్తిని చూపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీడీ లు పరంజ్యోతి, రాజేశ్వరి, రాకేష్ శర్మ, రాఘవేంద్ర, జగదీష్ అథ్లెటిక్స్ కోచ్, రమణమ్మ, సందీప్, దామోదర్, సిద్దు, నవీన్ మరియు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.




# కేతకి ఆలయంలో సంగమేశ్వర ఆరుద్ర నక్షత్ర పూజలు

- స్వామివారికి ఆరుద్ర పలాంకరణ

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు29 (జనంసాక్షి):** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి( పోతిరెడ్డిపల్లి ) చౌరస్తాలో గల శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా గురువారం ఆరుద్ర నక్షత్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము స్వామివారికి అభిషేకం అనంతరం ఆరుద్ర పలాంకరణ ( పండ్లు, స్వీట్లతో ప్రత్యేక అలంకరణ) చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి స్వామి వారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. భక్తులకు ఆలయ అర్చకులు నాగరాజు స్వామి, శివ స్వాములు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# ఎమ్మెల్సీ కోదండరామ్ కు శుభాకాంక్షలు తెలిపిన బిజ్వార్ మహేష్ గౌడ్

**మఖ్తల్, ఆగష్టు 29 (జనంసాక్షి):**తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాం ఇటీవల ఎమ్మెల్సీ పదవి స్వీకరించగా సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఆయనను హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుకుగా పాల్గొని ఉద్యమానికి ఊపిరి పోసిన కోదండరాం చేసిన సేవలను ఏనాడు మరువకూడదన్నారు. ఉద్యమ కాలంలో హైదరాబాద్ నుండి ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు నారాయణపేట, మక్తల్ కు వచ్చిన సందర్భంలో తెలంగాణ ఉద్యమం ఏ విధంగా కొనసాగుతుందనే విషయాన్ని ఎప్పటికప్పుడు తెలిపే వారని గుర్తు చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో తన అనుయాయులతో ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు. ఆయన చేసిన ఉద్యమ ఫలితం వల్లనే నేడు తెలంగాణ వచ్చినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను చట్టసభల్లో వినిపించేందుకు ఎమ్మెల్సీ పదవి దక్కడం ప్రజల అదృష్టం అన్నారు. చట్టసభలోప్రజల గొంతు వినిపించి తీరుతారన్నారు. కోదండరామ్ ఎమ్మెల్సీ కావడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు మంచి రోజులు వచ్చాయని ఎమ్మెల్సీ పదవి ఇచ్చినందుకు సామాజిక కార్య కర్తల తరపున ప్రభుత్వా నికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యాశాఖ మంత్రి పదవిని కూడా కేటాయిం చాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హాయంలో విద్య నిర్లక్ష్యానికి గురైందని వేలాది అధ్యాపక పోస్టులను నింపకుండా విద్యను కుంటుపడేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కుంటుపడిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కోదండరాం సరైన వ్యక్తి అన్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, అదేవిధంగా నూతన అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మహేష్ గౌడ్ కోరారు.



# ఆనందోత్సహాల మధ్య గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

- మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్

**సదాశివపేట, ఆగస్టు 29(జనంసాక్షి):**శాంతియుత వాతావరణం లో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్ అన్నారు. గురువారం సదాశివపేట పురపాలక సంఘం కార్యాలయంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మండపాల నిర్వాహకుల సమక్షంలో వైస్ చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉత్సవ సమితి సభ్యులు తమ సూచనలు అభిప్రాయాలు తెలియజేశారు. రోడ్డు మరమ్మత్తులు, విద్యుత్, శోభయాత్ర సమయంలో ఉండే సమస్యలపై చర్చించారు. పండుగలను సామరస్యంగా నిర్వహించుకుందామని, పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే పురపాలక సంఘం ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌ను బలమైన రాజకీయ శక్తిగా మారుస్తాం

- ఇంచార్జి రాజిరెడ్డి

**శివ్వంపేట,ఆగస్ట్29(జనంసాక్షి):** నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దుతామని నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన మత్స్య కార్మిక సంఘం సభ్యులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సాపూర్ లోని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ల సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ రాజిరెడ్డి పార్టీ కండువా కప్పి సాధారంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎప్పుడు పార్టీకి అండగా ఉండాలనీ రాజిరెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మత్స్య కార్మిక సంఘం నాయకులు కోడలి నాగేష్, కాముని కిషన్, గంగారం, జీడిపల్లి రాజు, ఎంపటి కృష్ణ, పూస నాగరాజు, కర్రె బాల్ సత్తయ్య, కిషన్, నరసింగరావు, ముద్దగాళ్ల సంజీవ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రాం రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు లక్ష్మీ రవీందర్ రెడ్డి, వారాల గణేష్, ప్రభులింగం గౌడ్, అరుణ్ తదితరులు ఉన్నారు.



# యువత స్వయంశక్తితో ఎదగాలిటీజిఐఐసి చైర్మన్ నిర్మల



**సదాశివపేట, ఆగస్టు 29(జనంసాక్షి):** యువత స్వయంశక్తితో ఎదగాలని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల రెడ్డిపేర్కొన్నారు. పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు నూతనంగా ఏర్పాటు చేసిన జనతా టీ ప్యాలెస్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల పై ఆధారపడకుండా వ్యాపార రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునుపల్లి సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడీల రాంరెడ్డి, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, పట్లూరి నాగరాజుగౌడ్, ప్రసన్న శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ,సీనియర్ నాయకులు పట్నం సుభాష్, రాయపాడు రమేష్,చిరు,అరుణ్, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు కడాలి అంజి, హోటల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే పిఆర్‌సి ప్రకటించాలి

- డీఎస్సీ ఫలితాలు విడుదల చేయాలి
- సభ్యత్వ నమోదుకు అన్యుహ స్పందన

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 29 (జనం సాక్షి):** ప్రభుత్వం వెంటనే పి ఆర్ సి ని ప్రకటించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమశేఖర్, మండల అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ కోరారు. గురువారంసంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలో టీపీటీఫ్ మండల శాఖ ఉపాధ్యాయుల సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోనికంకొల్, అంతారం, పెద్ద చల్మడ, మేళా సంఘం, తాటిపల్లి, లోనికలన్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రభుత్వం పి ఆర్ సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.వివిధ పాఠశాలల్లో నిర్వహించిన సభ్యత్వ కార్యక్రమానికి స్పందన లభించిందని వారు తెలిపారు. టిపిటిఎఫ్ సంగం ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు అశోక్, గీతామాలిని,గోవర్ధన్, ముజాఫరుద్దీన్, సాయిలు, అమీనొద్దీన్, నవీన్, శ్రీనివాస్, వినయ్ పాల్గొన్నారు.



# కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండాలి

◆ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**మెదక్ బ్యూరో, ఆగస్టు 29(జనంసాక్షి):**కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను నూరు శాతం పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. హైదరాబాద్ నుండి గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసారథి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఓటరు మెర్జింగ్, ఓటరు జాభితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అబ్యంతరాలు, పిర్యాదులు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో 20 మండలాల పరిధిలో 493 గ్రామ పంచాయతిల పరిధిలో 4232 వార్డులున్నట్లు తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉన్నదని, అందువల్ల గ్రామ పంచాయతీ వార్డులు వారిగా కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. టి.ఈ. పోల్ సాఫ్ట్ వేర్ నందు ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతున్నదని, జిల్లాలో ఇప్పటి వరకు 50 శాతం వరకు ఓటరు జాభితా మెర్జింగ్ పూర్తి చేశామని, మిగిలిన 50 శాతం రానున్న రెండు రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నామని, ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. 9వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లాలో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సెప్టెంబర్ 21 వ తేదీన వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసినఎమ్మెల్యే



మల్దకల్ ఆగస్టు 29 (జనంసాక్షి) గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మల్దకల్ మండలం కళ్యాణి లక్ష్మి,షాదీమూరక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీ చేశారు.మల్దకల్ మండలం పరిధిలోని వివిధ గ్రామంలోని సంబంధించిన 243 మందికి కళ్యాణ లక్ష్మి,షాదీమూరక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూఎన్నికల తర్వాత కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది.ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.మహిళలు కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్,జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు,మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి , సింగల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వీరన్న,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి,సత్యరెడ్డి, సీతారాం రెడ్డి,మధుసూదన్ రెడ్డి,విక్రమసింహారెడ్డి, నాయకులు అజయ్, తూం కృష్ణ రెడ్డి,గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటన్న, వెంకటేశ్వర్ రెడ్డి, సవారన్న,యాకోబు,జయరాం , ప్రతాప్,నరేందర్ ,మధు,ప్రవీణ్, నర్సింహులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి



**వీపనగండ్ల, ఆగస్టు 30 (జనంసాక్షి):**వీపనగండ్ల సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు గురువారం అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని పహాని నకల్ పై తీసుకున్న రుణాలకు ఇది వర్తింపజేయాలని రుణమాఫీ పై ప్రభుత్వ విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాల్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల ముందు ప్రతి రైతుకు రెండు లక్షలు మాఫీ చేస్తారని నేడు ప్రతి కుటుంబానికి రెండు లక్షల మాఫీ చేస్తారని అంతకంటే ఎక్కువ ఉంటే రైతు మొదలు జమ చేయాలని నిబంధన పెట్టడం రెండు లక్షలకు పైబడిన వారి అప్పులు రద్దు చేయకుండా రైతులను మోసం చేసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని ఆయన విమర్శించారు. అంతేకాకుండా ఏజెన్సీలో పట్టాదారు పాసుపుస్తకాలు లేకుండా పహాని నకల్ పై అనేక మంది రైతులు రుణాలు తీసుకున్నారని వీరికి కూడా రైతు రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వం బేషరతుగా మొదటగా బ్యాంకులో రైతు రుణమాఫీ జమ చేయాలని అలా కాకుండా వడ్డీలు కట్టుకోమని రేషన్ కార్డు లేవని, పట్టాదారు పాస్ పుస్తకాలు లేవని వివిధ షరతులు విధిస్తూ నేడు అర్హులైన రైతుల రుణాలు మాఫీ కాకుండా ప్రభుత్వ నిబంధనలు అడ్డుగా ఉన్నాయని వెంటనే వీటిని సడలించి రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రుణమాఫీ చెయ్యకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున రైతుల సమీకరించి ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మండల తహసీల్దార్ కు వినతిపత్రి ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబ్ పాషా, మండల నాయకులు వి.కృష్ణయ్య, బాల గౌడ్, సి.హెచ్ వెంకటయ్య, ఖాజా హుస్సేన్,రవి ప్రసాద్ వెంకటేశ్వర్లు గౌడ్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదుపై కార్యచరణ



**మక్తల్ ఆగస్టు 29(జనంసాక్షి):**నర్వ మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయం లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యశాల అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండలంలోని గ్రామస్థాయి బూత్ కమిటీ గ్రామంలో క్రియాశీలంగా ఉన్న కార్యకర్తలకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల సభ్యత్వ నమోదు అధ్య క్షులు ఉండేకోడ్ జనార్దర్, ఉపా ధ్యక్షులు నర్సి ములు, సంజయ్, బీజేపీ సోషల్ మీ డియా నర్వ మండల కన్వీనర్మీసాల అశోక్ గౌడ్, నర్వ మండల బీజేపీ కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**నారాయణపేట,జిల్లా,బ్యూరో,(జనంసాక్షి):** నారాయణపేట పట్టణలోని హాజీఖాన్ పేట కుర్వగేరి కి చెందిన కుర్వ లింగప్పకు గురువారం సివిఅర్ భవన్ లో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం.పర్ణికరెడ్డి ఎల్ఓసి పత్రాన్ని అందచేశారు.బాధితుడు గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగిపోవడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందగ,ఆసుపత్రి డాక్టర్ ఆపరేషన్ చేయాలని సూచించడం జరిగింది.ఆర్థిక పరిస్థితి బాగాలేక పోవడంతో బాధితుడు ప్రభుత్వం నుండి తనను ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరడంతో ఆపరేషన్ అయ్యే ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 75 వేలు ఎమ్మెల్యే ఇప్పించారు.అందుకు సంభందించిన ఆర్డర్ కాపీని గురువారం ఎమ్మెల్యే బాధితుడికి అందచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గందే. అనసూయ చంద్రకాంత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి. సలీం, సీనియర్ నాయకులు బండి. వేణుగోపాల్, జి.సుధాకర్,సతీష్ గౌడ్,కౌన్సిలర్ మహేష్, మాజీ కౌన్సిలర్లు వినోద్, మారుతీ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేట మండలంలో పండుగలా బిజెపి సభ్యత్వం చేయాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** నారాయణ పేట మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో ఒక పండుగలా నిర్వహించి అందరినీ ఆకట్టుకుకోవాలని బిజెపి జిల్లా సభ్యత్వ నమోదు కో కన్వీనర్ కెంచే శ్రీనివాస్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం నారాయణపేట పార్టీ కార్యాలయంలో జరిగిన మండల బిజెపి సమావేశంలో వారు మాట్లాడుతూ గతం కంటే సభ్యత్వ సంఖ్య ని పెంచాలని దానికొరకు మండల కమిటీ సభ్యత్వ కమిటీలు పూర్తి. స్థాయిలో పనిచేయాలని కోరారు. ప్రపంచం లోన్ అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపి గిన్నిస్ బుక్ రికార్డు పొందిందని తెలిపారు.ప్రస్తుతము తెలంగాణ రాష్ట్రం లో బిజెపి నీ అదరించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాబోవు రొజుల్లో తెలంగాణ లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిరాణించాలంటే ప్రజల పక్షాన ఉండి పనిచేయాలని పిలుపు నిచ్చారు బి ఆర్ ఎస్ ,కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలు విసిగి పోతున్నారని ఇచ్చిన హామీలను ఆమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ఈ కార్యక్రమములో మండల బిజెపి అధ్యక్షుడు సాయిబన్న, ప్రధాన కార్యదర్శి గనప శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, నాగిరెడ్డి, వై.నారాయణరెడ్డి,కొంగారి రాములు, సిద్దప్ప, శివప్ప, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# పేట కమిషనర్‌ను సస్పెండ్ చేయండి

◆ బిజెపి రాష్ట్ర నాయకులు నెమలికొండ వేణుమాధవ్



**సంగారెడ్డి ప్రతినిధి ,ఆగస్టు 29(జనంసాక్షి)** సదాశివపేట మున్సిపల్ కమిషనర్ జే. ఉమాను వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు కొండ వేణుమాధవ్ డిమాండ్ చేశారు. గురువారం సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ పాటిల్ స్థానంలో ఆమె భర్త శివరాజ్ పాటిల్ ను మునిసిపల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో అధికారికంగా చైర్ పర్సన్ స్థానంలో కూర్చోబెట్టడంపై నెమలికొండ వేణుమాధవ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్వయంగా మున్సిపల్ కమిషనర్ సమక్షంలోనే చైర్ పర్సన్ భర్త శివరాజ్ పాటేల్ నిబంధనలను అతిక్రమించడం, ఇప్పటికే శివరాజ్ పాటిల్ మున్సిపల్ వ్యవహారాల్లో అతిగా జోక్యం చేసుకోవడంపై వేణుమాధవ్ మండిపడ్డారు. భార్య స్థానంలో భర్త కూర్చునే విషయం మహిళలను అందరిని అగౌరవ పరచడమే అన్నా రు. ఓ మహిళగా జిల్లా కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల విదేశీయులకు బర్త్ సర్టిఫికెట్లు మంజూరు చేశారనే ఆరోపణలు మున్సిపల్ కమిషనర్ పై ఉన్నట్టు నెమలికొండ వేణుమాధవ్ గుర్తు చేశారు. శివరాజ్ పాటెల్ వ్యవహరించిన తీరు అనాగరికం అని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**జోగిపేట,ఆగస్టు29(జనంసాక్షి):**ఆందోల్ మండల పరిధిలోని అక్సన్ ప ల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మెజర్ ధ్యాన్ చంద్ జయంతి ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన స్ఫూర్తి తో విద్యార్థులు చదువుతో పాటు ఆటలో ముందుండాలి అని ఉపాధ్యాయులు తెలిపారు ధ్యాన్ చంద్ ఒలంపిక్ క్రీడలలో బంగారు పతకాలు సాధించిన ఘనత ఆయన హకి ఆడే విధానని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు ఈసందర్భంగా బు ఉపాధ్యాయులు ప్రవీణ,మధుసూదన్ రెడ్డి, జ్యోతి వెంకట రత్న కుమారి, దీప, వేంకటేశ్వరి లాయక్ అలి, సన , పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**జోగిపేట ఆగస్టు 29(జనం సాక్షి) :** జోగిపేట పట్టణ మున్సిపల్ ఆవరణలో గురువారం సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి,మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య వైస్ ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ డాకూరి వెంకటేశం కౌన్సిలర్స్ సురేందర్ గౌడ్ రంగ సురేష్ నాగరాజ్ (నాని), చందర్,మాజీ కౌన్సిలర్ పట్లొల్లా ప్రవీణ్, పీట్ల లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు పడిగె సత్యం, కోషికె రాజశేఖర్, చిట్యాల మధు గుర్రపు కృష్ణ,అల్లే యాదగిరి,ఆకుల నందు అబ్బాస్ అలీ యాదయ్య,మురళీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడుకి అప్పగించిన ఎస్ఐ సురేంద్రబాబు




**కృష్ణ, ఆగస్టు 29 (జనం సాక్షి)** కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామానికి చెందిన సి.రాఘవేంద్ర (రాజశేఖర్) తండ్రి పేరు సి.తిప్పణ వ్యక్తి మొబైల్ పోయిందని కంప్లైంట్ ఇవ్వగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గంటన్నర లో ట్రెస్ చేసి పోలీసులు సిఐఆర్ అప్లికేషన్ ద్వారా బాధితుడుకి సెల్ ఫోన్ ను ఎస్,ఎస్,ఐ సురేంద్ర బాబు, సుదర్శన్ గౌడ్, అప్పగించారు. బాధితుడు పోలిసులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బందిలు మాట్లాడుతూ,, ఎవరైనా తమ యొక్క మొబైల్ ఫోను పోగొట్టుకున్న లేదా ఎవరైనా దొంగలించిన, వెంటనే సిఐఆర్ పోర్టులో తమ ఫోన్ యొక్క వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపి, ఎవరికైనా మొబైల్ ఫోన్, మరియు అనుమానిత వస్తువులు ఇతర విలువైన వస్తువులు, దొరికితే సమిపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు అప్పగించాలన్నారు.

## వ్యవసాయ అధికారి చంద్రమౌళి బదిలీ

**పెబ్బేరు ఆగస్టు 29 (జనంసాక్షి) :** ప్రభుత్వ బదిలీల లో భాగంగా పెబ్బేరు మండల వ్యవసాయ అధికారి చంద్రమౌళి పెబ్బేరు నుండి గద్వాల జిల్లా కు బదిలీపై వెళ్లారు. దాదాపు 6 సంవత్సరాల పాటు పెబ్బేరు మండలం లో గల రైతులకు సేవలు అందించడం గర్వంగా భావిస్తున్నా నేను పనిచేసిన ఈ కాలంలో నాకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు. పెద్దమందడి మండల వ్యవసాయధికారి సైదులు పెబ్బేరు ఇంచార్జిగా నిన్న బాధ్యతలు స్వీకరించారు.

# గ్రామ గ్రామాన బీజేపీ సభ్యత్వ నమోదు పండగలా జరగాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



**మక్తల్ ఆగస్టు 29 (జనంసాక్షి) :** గ్రామ గ్రామాన బిజెపి సభ్యత్వ నమోదు పండుగల జరగాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం నర్వ మండల కేంద్రంలోని బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ఫార్మ్ హౌస్ లో మండలం స్థాయి మరియు బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కావాలంటే సెప్టెంబర్ 5 నుండి మొదలు కాబోయే బీజేపీ సభ్యత్వం పెద్ద సంఖ్యలో జరగాలి సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాంపురం నర్సిములు, బీజేపీ నర్వ మండల సభ్యత్వ ఇంచార్జ్ జగనథం, సభ్యులు సంజీవ్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధక్షులు వావిల్లా రవి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కాంప్లెక్స్ అధికారి గణేశ్ సింగ్



**కృష్ణ, ఆగస్టు 29 (జనంసాక్షి) :** కృష్ణ మండలం ముడుమాల్ గ్రామం ప్రాథమిక పాఠశాల సందర్శనలో కాంప్లెక్స్ అధికారి గణేశ్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాలలో అమలవుతున్న పౌండెషన్ లిటరెరి మరియు న్యూమేరసి కార్యక్రమం అమలు తీరు, మధ్యాహ్నం భోజనం వివరాలు, రికార్డులు, ఉపాధ్యాయుల డైరీ, విద్యార్థుల పార్మెటివ్, అసెస్మెంట్ -1, రికార్డులు, పెరెంట్స్, ఉపాధ్యాయుల మిటింగ్ వివరాలు, కిచెన్ గార్డెన్, ఉపాధ్యాయుల హజరు పట్టిక, విద్యార్థుల అడ్మిషన్లు తదితర వివరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా అకాడమీక్, గైడెన్స్, రికార్డ్స్, లో వారి సూచనలు సలహాలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మొదటి సారి పాఠశాల సందర్శనకు వచ్చి ఉపాధ్యాయులతో ముఖాముఖీ అయి విద్యాపర అంశాలను చర్చించి, వాళ్లని,మంచిగా పని చేయాలని, విద్యార్థుల చదువు విషయంలో అందరు ఒక జట్టుగా ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. అనంతరం వారికీ ప్రాథమిక పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్, ఉపాధ్యాయులు రమణ, రాధరాణి, లక్ష్మీ నారాయణ, మహేశ్వరి, నిజగుణ, సిఆర్పి రమేష్ ఉన్నారు.

# శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల నడిగడ్డ ఆగస్టు 29 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ప్రాథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ పొందిన యువతకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఎమ్మెల్యే ప్రాథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి పూల మొక్కలను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నెలరోజులు కిందట గద్వాల జిల్లా కేంద్రంలో ఆరె కటిక సంఘం కమిటీ హాల్ నందు ప్రాథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచితంగా ఉపాధి శిక్షణ భాగంలో ఎలక్ట్రిషన్స్ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించి దాదాపుగా 40 మంది విద్యార్థులకు శిక్షణ అందించడం జరిగింది. శిక్షణ పొందిన విద్యార్థులకు హైదరాబాదులో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ను ఏర్పాటు చేసి ఎంతోమంది యువతకు ఉపాధిని కల్పించే విధంగా కృషి చేయాలి అని కోరారు.నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిరెడ్డి, జిల్లా ఆరె కటక సంఘం అధ్యక్షుడు అభిలాష్, గద్వాల టౌన్ అధ్యక్షుడు బాలాజీ, ప్రాథం ఫౌండేషన్ కోఆర్డినేటర్ పరిమిల, ట్రైనర్ జగదీష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు అంటూ.. మహబూబ్‌నగర్‌లో 78 ఇళ్ల కూల్చివేత



**మహబూబ్‌నగర్ (జనంసాక్షి) :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సర్వే నెంబర్ 523 లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారని మహబూబ్ నగర్ అర్బన్ తహశీల్దార్ సిబ్బంది, పోలీస్, మున్సిపల్ అధికారులు గురువారం తెల్లవారుజామున 3 గంటల నుండి 5 గంటల వరకు దాదాపు 78 ఇండ్లను నేల మట్టం చేశారు. కొన్ని ఇండ్లు నిర్మాణం పూర్తి అయినవి, మరికొన్ని నిర్మాణంలో ఉన్న ఇండ్లను ప్రొక్లేన్ లతో కూల్చివేశారు. ఈ సర్వే నెంబర్ లో దాదాపు 83 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని , అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కొంత మంది లబ్దిదారులకు ఇండ్లు కట్టుకోవడానికి పట్టాలను ఇచ్చారని , తర్వాత వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ పట్టాలను తిరిగి తీసుకొని కొంతమందికి పట్టాలివ్వగా , మరికొంత మంది స్థలాలను అక్రమంగా ఆక్రమించుకున్నట్లు మరికొన్నింటిని ప్రజాప్రతినిధులు దొంగ పట్టాలను సృష్టించి అమ్ముకొన్నట్లు తహసిల్దార్ కు పిరియాదులు అందినట్లు సమాచారం . ఇండ్లు కోల్పోయిన దివ్యాంగ బాధితులు గురువారం కూలగొట్టిన ఇండ్లు వద్ద ఆందోళన చేపట్టారు. తమకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలోనే ఇండ్లు కట్టకున్నామని, మా దగ్గర ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు కూడా ఉన్నవని, అయినా అధికారులు ఎలాంటి నోటీసులు కాని, సమాచారం లేకుండా మా ఇంటిని నేల మట్టం చేశారని బాధితులు ఏకరువు పెట్టుకున్నారు.

## అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య



**బాలానగర్ ఆగస్టు 29 (జనం సాక్షి) :** అప్పుల బాధ భరించలేక ఓ వ్యక్తి చెట్టు ఉరేవేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది . బాల్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామానికి చెందిన రాములు (38) అనే వ్యక్తి ఆటో నడుపుతూ జీవనం కొనసాగించేవాడు. అత్త అత్తగారి ఊరైన రాజాపూర్ వచ్చాడు. ఈ నేపథ్యంలో అప్పులు భరించలేక గురువారం తెల్లవారుజామున బాలనగర్ మండలం పెద్దయ్యపల్లి చౌరస్తా సమీపంలోని ఓ చింతచెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నరు . మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## జడ్చర్లలో వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం




**మహబూబ్‌నగర్ ఆగస్టు 29 (జనంసాక్షి) :** జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని గురువారం జడ్చర్ల కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుడ్డానికి ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థులు బాల్యం నుండే విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని ఆయన సూచించారు. క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన తెలుస్తుందని ఎమ్మెల్యే పేరు కొన్నారు.

జనంసాక్షి

# సభ్యత్వాలను సరళ్ యాప్‌లో నమోదు చేయాలి

## బీజేపీ నేత పురుషోత్తం రెడ్డి



**వనపర్తి,ఆగస్టు29(జనంసాక్షి) :** పార్టీ సభ్యత్వాలను ఆన్ లైన్ ఆఫ్ లైన్లలో చేసుకోవచ్చని నమోదు రాష్ట్ర సర్పంచుల సంఘం ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు బీజేపీ నేత ఆర్ పురుషోత్తం రెడ్డి వెల్లడించారు. గురువారం వనపర్తి బీజేపీ కార్యాలయంలో మండల పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం జరిగింది. వనపర్తి మండల అధ్యక్షుడు సందా వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పురుషోత్తం రెడ్డితో పాటు రామన్నగారి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కాపు మాధవరెడ్డి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి మండలంలో సభ్యత్వం క్యూర్ కోడ్లో గాని, సరళ యాప్ లో కూడా చేసుకోవచ్చని అన్నారు.సెప్టెంబర్ 1 వ తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభిస్తారని తెలిపారు. సెప్టెంబర్ మూడవ తేదీన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి గారు ప్రారంభిస్తారని, సెప్టెంబర్ 4, 5 తేదీల్లో జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు డి .నారాయణ ప్రారంభిస్తారని, సెప్టెంబర్ ఆరో తారీకు లో అన్ని గ్రామాల్లో ప్రారంభించాలని వెల్లడించారు. మండలంలోని 10 శక్తి కేంద్రాలకు కన్వీనర్, కో కన్వీనర్లను నియమించారని, అన్ని గ్రామాల్లో తప్పకుండా సెప్టెంబర్ ఆరో తేదీన ప్రారంభించి, ప్రతి బూతులో 200 మందిని సభ్యత్వం చేర్పించాలని, అదేవిధంగా 100 మందిని చేస్తే క్రియాశీల సభ్యునిగా సభ్యత్వం వస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంలో గడపగడపకు చేరే విధంగా కార్యకర్తలు పని చేయాలని వివరించారు. ఈ సన్నాక సమావేశంలో వనపర్తి మండలం సభ్యత్వ కన్వీనర్ వెంకటేష్ నాయక్ ,కోకోనర్లు అంజి నాయుడు, రామకృష్ణ జిపి. వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రాజేందర్, కోశాధికారి రాజేష్, ఐటీ సెల్ కన్వీనర్ జయపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, అన్ని గ్రామాల బూత్ స్థాయి అధ్యక్షులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

## ఎస్సై చంద్రకాంత్ సూచనలు

**మానవపాడు, ఆగస్టు 29 (జనం సాక్షి) :** అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ ఆదేశాల మేరకు మానవపాడు ఎస్సై చంద్రకాంత్ గురువారం సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సైమాట్లాడుతూ... గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.గణేష్ అదేవిధంగా



షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయకూడదని చెప్పారు.

# మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి

## కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి

## జెమ్ కిడ్నీ హాస్పిటల్ ను ప్రారంభించిన కార్పొరేటర్



**ఎల్బీనగర్, ఆగస్టు 29 (జనంసాక్షి) :** ఎల్బీనగర్ ప్రాంత వాసులకు అత్యున్నత స్థాయి కిడ్నీ వైద్య చికిత్సలు అందించేందుకు సాగర్ రోడ్డు సమీపంలో యశోద నగర్ లో మేనేజింగ్ డైరెక్టర్, యూరాలజీ డాక్టర్ బి. సంతోష్ నూతనంగా ఏర్పాటు చేసిన జెమ్ కిడ్నీ హాస్పిటల్ (యూరాలజీ, అండ్రాలజీ, లాప్రోస్కోపీ )ను వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, డాక్టర్ బి సంతోష్, డాక్టర్ ఉషశ్రీ లతో ప్రత్యేక పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, అనంతరం హాస్పిటల్ లోని పలు విభాగాలను సందర్శించారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మానవతా దృక్పథంతో చికిత్సలను అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యం డాక్టర్ బి సంతోష్ ను అభినందించారు. ఎండి. యూరాలజిస్ట్ డాక్టర్ బి.సంతోష్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో 25 పడకలతో జేమ్ కిడ్నీ హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగిందని, కిడ్నీ చికిత్స విభాగంలో అత్యధిక సాంకేతికత అందుబాటులో ఉందని అత్యంత నైపుణ్యం కలిగిన స్పెషలిస్టుల, నర్సులు టెక్నీషియన్ల బృందంతో ఇక్కడ అత్యున్నత స్థాయి చికిత్సలను అందిస్తామని తెలిపారు. సామాన్యులకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని సంకల్పాన్ని ప్రజలకు వివరించేందుకు, వైద్యము అందించేందుకు తమ ముందుంటామని తెలిపారు.

## 26 మద్యం సేవించి వాహనాలు నడిపితే

# జరిమానాతో పాటు జైలు శిక్ష

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 14 మందికి జైలు శిక్ష

### 13 మందికి జరిమానా : పట్టణ సీఐ జీ.సంతోష్ కుమార్



**తాండూరు అగస్టు 29(జనంసాక్షి) :** మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని పట్టణ సిఐ జీ.సంతోష్ కుమార్ హెచ్చరించారు. ఇటీవల నిర్వహించిన వాహనాల తనిఖీలో పలువురు మద్యం సేవించి పట్టుబడ్డారు. ఈ మేరకు వారిని కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ న్యాయమూర్తి నామాల అశోక్ కేసుల వివరాలను పరిశీలించారు.ఇందులో కె. రమేష్, అంతారం, ఎస్. కిషన్, రాంనగర్, జహీరాబాద్, హెచ్. సాగర్ , నీళ్లపల్లి, వీ.బాబు,కోట బాస్పల్లి, ఎండీ.నవాజ్,సేడం, కె. నరేష్, గోనూర్, ఎస్. వెంకటేష్,కోట్‌పల్లి, అంబాదాస్, గుమస్తా నగర్, తాండూరు, ఆశప్ప, తాండూర్, ఎన్. మున్నయ్య, తాండూరు, సాయప్ప, చంద్రవంచ, కె. శాంతు కుమార్, తాండూరు, ఎం. రవి, తాండూరు, కాశప్ప , తాండూరు మొత్తం 14 మందికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు జరిమాన విధించారు.

# వినాయక చవితి పండుగ ఏర్పాటుపై సమీక్ష



**ఎల్‌బినగర్ ఆగస్ట్ 29 (జనంసాక్షి) :** రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో లిబి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ లు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారుల్లో గణపతి విగ్రహాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చెట్ల కొమ్మలను తొలగించాలని, కాలనీలలో గుంతలుగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని, వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చూసుకోవాలని,కరెంటు తీగల ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, వినాయక మండపాల వద్ద శుభ్రతగా ఉంచుకునే చర్యలు తీసుకోవాలని పలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ రమేష్ బాబు, స్ట్రీట్ లైట్స్ ఏఈ జగన్నాథం, లా అండ్ ఆర్డర్ ఎస్సై ఏడుకొండలు, హార్టికల్చర్ మేనేజర్ మేధ, కరెంట్ ఏ యి రణధీర్, ఎంటమాలజీ ఏ యి రవీందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి గణపతి నగర్ కాలనీ సంక్షేమ సంఘ భవనంకు భూమిపూజ



**ఎల్‌బినగర్ ఆగష్టు 29 (జనంసాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని శ్రీ సాయి గణపతి నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న కాలనీ సంక్షేమ సంఘ భవనముకు భూమి పూజ చేశారు.చేసి పనులను కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి కాలనీలో ఐక్యమత్యం ఏర్పాటు చేసుకొని సొంతంగా సంక్షేమ భవనాలు నిర్మించుకున్నందుకు కాలనీ సంక్షేమ సంఘాలకు అభినందనలు తెలియజేశారు.కాలనీలో ఉన్న పురాతన భూగర్భ డ్రైనేజీ సమస్య నూతన లైన్లో వేయించి సమస్య కలుత్తకుండా కృషి చేస్తానని అన్నారు.నూతన భవనం కొరకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని అదేవిధంగా కాలనీలో మిగిలి ఉన్న సమస్యలను దశలవారుగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు వెంకటేష్,బాలాజీ,లక్ష్మణా స్వామి, సత్యనారాయణ, నర్సింహులు,జంగా రెడ్డి బిజెపి నాయకులు పారంద సాయి, కడారి యాదగిరి, సాయి రామ్ గౌడ్,జయ తేజ,ప్రవీణ్ కుమార్,రవి తేజ మరయు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు భాష సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

## చిత్రకారుడు రాము నాగార్జున




**ఎల్బీనగర్, (జనంసాక్షి) :** అమ్మ ప్రేమ లా స్వచ్ఛమైనది మన తెలుగు భాషు చిత్రకారుడు రాము నాగార్జున పు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కార్టూనిస్టు రాము నాగార్జున పు వినూత్నంగా తన కుంచెతో అందమైన వర్ణ చిత్రాన్ని చిత్రించి తెలుగు భాషా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు తన చిత్రంలో తల్లి బిడ్డల చిత్రాన్ని రూపొందించి తల్లి ప్రేమలో ఎంత మాధుర్యం ఉంటుందో తెలుగు భాష లో కూడా అంతే మాధుర్యం ఉంటుందని తన చిత్రం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా చిత్రకారుడు రాము మాట్లాడుతూ తెలుగు భాష సంస్కృతి సాంప్రదాయాలను విస్మరించకుండా వాటి పరిరక్షణకు పాటుపడాలని ప్రోత్సహించాలని మన తెలుగు ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.